# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- దేశవ్యాప్తంగా పిపిపి మోడ్ లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు
- సైనిక్ స్కూల్ అర్హ్వత పరిశీలనలో భాగంగా వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 13 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 4







## దానవాయి గూడెం గురుకులాన్ని...
# ఆదర్శవంతంగా తయారు చేస్తాం...

**గురుకుల పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 80 లక్షలు మంజూరు...**

- **దానవాయిగూడెం పాఠశాల, కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి...**

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి...**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాంతరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా

మిగతా 2 లో...

# గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనుల పరిశీలన

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ముదిగొండ నవంబర్ 12( ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం కమాలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. గోడౌన్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుందుకు అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు. గోడౌన్ నిర్మాణం పూర్తి చేసి సకాలంలో అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, యస్.సి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు.

- మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్



**తిరుమలాయపాలెం, నవంబర్ 12, ప్రజాజ్యోతి :** రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుంటే 500 రూపాయలు బోనస్ అదనంగా వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, జిపిఓ దీవెన, సీసీ రాములమ్మ, పోట్ల కిరణ్, జడల రమేష్, ఆర్ వెంకటరెడ్డి, దడిదల వెంకన్న, దివ్య, శ్రీనివాస్, దడిదల రమేష్, అశోక్, నరేష్, లింగయ్య, రవి, గుర్రాల రాముడు, కాడబోయిన శైలజ, మౌనిక, ఏటీఎం కలకోట సంపత్, కుమార్, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తాం...

(మొదటి పేజీ తరువాయి...)

ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్ చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు. దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు. పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక



లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చొరవతో బాలికల గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ఆదర్శంగా గురుకులం తీర్చిదిద్దాలని అన్నారు. గురుకులంలో చేపట్టే పనులు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాలని, ప్రిన్సిపల్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల క్రీడలను ప్రోత్సహిస్తూ అవసరమైన వాలీ బాల్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేయాలని అన్నారు. ల్యాబ్ పరికరాలు అవసరమైనవి చేపట్టాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ దుర్గ, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందులను వేటాడితే జైలుశిక్ష తప్పదు.

- మధిర ఫారెస్ట్ రేంజ్ ఎస్ఐ వెంకటలక్ష్మి



మధిర ప్రజా జ్యోతి అడవి పందిని వేటాడి చంపడం చట్టపరంగా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం, వన్యప్రాణులను అనుమతి లేకుండా వేట చేయడం నిషేధం. అడవి శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం — ఆ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం, షెడ్యూల్ లో పేర్కొన్న ఏ వన్యప్రాణినైనా అనుమతి లేకుండా వేట చేయడం లేదా చంపడం నేరం. ఈ నేరం నిర్ధారణ అయినపుడు సెక్షన్ 51 కింద కనీసం మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు కనీసం ₹10,000/- నుంచి లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడుతుంది. పునరావృత నేరాలకు శిక్షా కాలం ఏడు సంవత్సరాల వరకు పెరుగవచ్చు. అలాగే వేటలో ఉపయోగించిన వాహనాలు, తుపాకులు, పరికరాలు ప్రభుత్వాధీనంలోకి జప్తు చేయబడతాయి. అడవి శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ ప్రాణాపాయం ఉన్నా లేదా పంటలకు నష్టం జరిగినా ముందుగా చీఫ్ వైల్డ్ ఫైర్ ఆఫీసర్ అనుమతి తీసుకోవాలి. స్వయంగా చర్యలు తీసుకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు, అని తెలిపారు. ప్రకృతిని, వన్యప్రాణులను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు గుర్తుచేశారు.

## సదిశ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో సత్తా చాటిన తోట లోహిత



మధిర ప్రజా జ్యోతి మర్లపాడు జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థిని తోట లోహిత (పదవ తరగతి) ఉచిత కార్పొరేట్ విద్య అందించేందుకు గాను ఇటీవల జరిగిన సదిశ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రంలోనే 4వ స్థానం మరియు ఖమ్మం జిల్లాలో ప్రథమ స్థానం సాధించి తోట లోహిత ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. భీమరాజు గారు మరియు ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్, కే. రమాదేవి, ఈ వీరయ్య సుదర్శనం వెంకటేశ్వర స్వామి, యరమల కోటారెడ్డి, లకావత్ బంగారు రవి రాయల ల్యాబ్ అసిస్టెంట్ ఎన్ రామకృష్ణ ఆఫీస్ సబార్డినేట్ ఎస్కే నాగూర్ గ్రామ పెద్దలు విద్యార్థి ప్రతిభ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు వన్నె తెచ్చిందని పలువురి ప్రశంసించారు



## విత్తనాల ఎరువుల డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

- కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్



పాలేరు ఆర్.సి నవంబర్ 12 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతువేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ డీలర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. యాసంగి ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్స్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి డీలర్లు పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా ప్రారంభమైన ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడలు



మధిర ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడలు బుధవారం ఘనంగా క్రీడా కన్వీనర్ ఎంఈఓ ప్రభాకర్ రావు, క్రీడా అడ్వైజరీ సెక్రటరీ చిన్ని, క్రీడా కో కన్వీనర్ రాజకుమారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మధిర తాహాసిల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథి టౌన్ సిఐ రమేష్ విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని, క్రీడల మానసిక శారీరిక ఉల్లాసానికి సహకరిస్తాయని మన మధిర పట్టణంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ వాలిబాల్ క్రీడల్లో అండర్ 14 బాయ్స్ మొదటి పాయిజన్ ఖమ్మం (నార్త్), సెకండ్ ప్రైజ్ ను ఖమ్మం (సౌత్), థర్డ్ ప్రైజ్ ను ఎన్కూర్ పొందగా, గర్ల్స్ అండర్ 14 వాలీబాల్ క్రీడల్లో ఫస్ట్ ప్రైజ్ ను ఖమ్మం (సౌత్), సెకండ్ ప్రైజ్ ముదిగొండ, థర్డ్ ప్రైస్ ఎర్రుపాలెం చెందినవారు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు పాల్గొన్నారు.

## సమయపాలన, క్రమశిక్షణ ఉన్నతికి సోపానం



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి: విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ వారి ఉన్నతికి సోపానాలని, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయము, ఆచరించదగినదని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి అన్నారు. పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులకై ఉపాధ్యాయుల అభ్యర్ధన మేరకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ 30 కుర్చీలను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతికి ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. ఈసందర్భముగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య చేస్తున్న అవిశ్రాంత సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచిలక్ష్యం నిర్దేశించుకొని దానికనుగుణంగా చదవాలని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య విద్యార్థులను కోరారు. కుంచకూరి సతీష్, ఝాన్సీ కుమారి పెళ్లి రోజు సందర్భముగా వారి అభీష్టం మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపకరించేలా కుర్చీలు అందచేసినట్లు ట్రస్ట్ చైర్మన్ పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బికోట్యా, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఉపాధ్యాయులు సువర్ణప్రసాద్, వీరబాబు, రమణ, రమేష్, కృష్ణకుమారి, రవికిషోర్, రమాదేవి పాల్గొన్నారు.

## సిపిఐ సానుభూతిపరుడు గువ్వల కృష్ణమూర్తి మృతి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని 28వ డివిజన్ కు చెందిన గువ్వల కృష్ణ (63) అనారోగ్యంతో బుధవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యుడు దండి రంగారావు అక్కడి శాఖ సభ్యులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య , ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ 28వ డివిజన్ సెక్రెటరీ లగిశెట్టి రమేష్, 29వ డివిజన్ సెక్రెటరీ వెంపటి రాము, డివిజన్ బాధ్యులు నారపొంగు నరసమ్మ, నారపొంగు శ్రీను, బూరెల రాము, పాండురంగ , దేవయ్య, 30 డివిజన్ సెక్రెటరీ మిరియాల నరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

- విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసాచారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని శ్రీనివాస చారి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు .వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రతి ఏటా మొత్తం చెల్లింపుల్లో 87 శాతం విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల విద్యుత్ బిల్లులను టీజీనపీడీసీఎల్ యాప్ , టి. వ్యాలెట్ ,గూగుల్ పే, ఫోన్ పే, పెటీఎం వంటి తదితర డిజిటల్ ప్లాటఫ◌ారమల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు.మొత్తం చెల్లింపుల్లో గత ఏడాది 2024 సంవత్సరంలో మొత్తం 165,806 మందిలో 1,43,748 మంది వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపు చేయగా ఈ ఏడాది 2025 సంవత్సరంలో నవంబర్ 11 వరకు మొత్తం 1,67,998 మందిలో 1,54,170 మంది వినియోగదారులు చెల్లించారని తెలిపారు.ప్రయోజనాలు కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సి న అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేసే సౌకర్యం.కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు.తక్షణంగా లావాదేవీ నమోదు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల సమాచారం వినియోగదారునికి చేరవేయడం పారదర్శకమైన అకౌంటింగ్ వ్యవస్థ సురక్షితమైన మరియు నమ్మదగిన చెల్లింపుల విధానం. విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లో టీజీఎన్పీడీసీఎల్ అని టైప్ చేసి డౌన్ లోడ్ చేసుకొని అందులో విద్యుత్ బిల్లు పై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల విద్యుత్ బిల్లులను చెల్లించాలని కోరారు .అలా చెల్లించడం వలన ప్రతి నెల చెల్లించవలసిన మొత్తం అప్రమత్త సమాచారం ముందే పంపిస్తుందని స్పష్టం చేశారు.టీజీఎన్పీడీసీఎల్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సులభతరం చేయడం,ఆధునీకరించడం దిశగా నిరంతరం కృషి చేస్తుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ వివరించారు .

## పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

- ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లను రికవరీ
- వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామానుజం తెలిపారు.పోగొట్టుకున్న,చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమాని కి ఇబ్బంది కలుగుతుంది. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని,ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆధారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న,చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇన్చార్జి హేమనాథ్ ,టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.

## గువ్వల కృష్ణకి నివాళులు అర్పించిన భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని 28వ డివిజన్ కు చెందిన గువ్వల కృష్ణ (63) అనారోగ్యంతో బుధవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భూక్య సురేష్నాయక్ వారి స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య , ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, హుస్సేన్, రమేష్, స్వామి, రమణ, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వాలబోయిన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నంత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి చాంబర్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ లక్ష్మీబాయి ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తో మర్యాదపూర్వకంగా కలిసిన కూరగాయల కమిషన్ వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ , సహచర కూరగాయల కమిషన్ వ్యాపారస్తులు డివిఎన్ శరత్ కుమార్ ఖమ్మం కు విచ్చేసిన సందర్భంగా వ్యవసాయ శాఖ కమిషనర్ ని వ్యవసాయ శాఖ అధికారులు కలిశారు.

## సంక్షేమ అధికారులు అందించే సేవలు మరువ లేనివి

- సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్



**సత్తుపల్లి నవంబర్12(ప్రజా జ్యోతి ) :** జే.వి.ఆర్ ఓసి నందు విధులు నిర్వహిస్తున్న సీనియర్ పి.ఓ అధికారి దేవదాస్ కొత్తగూడెం సింగరేణి సూపర్ బజార్ కు బదిలీ పై వెళుతున్న సందర్భంగా తీగల క్రాంతి కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి సంస్థను లాభాల్లోకి తీసుకరావడానికి కార్మికులు పడుతున్న కష్టాన్ని గుర్తించి కార్మిక వర్గానికి సంస్థకు వారధిగా నిలుస్తు, కార్మికులకు న్యాయబద్ధంగా రావలసిన సంక్షేమఫలాలను ఎప్పటికప్పుడు కార్మిక కుటుంబ సభ్యులకు చేరవేస్తూ సంక్షేమ అమలు కోసం వారు కీలక పాత్ర పోషిస్తారని వెల్ఫేర్ ఆఫీసర్ సేవలు కంపెనీలో చాల విలువైనవి ఎన్నటికీ కార్మిక వర్గం మరువలేనివని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ తెలిపారు. సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో సంక్షేమ అధికారి దేవదాస్ సుమారు మూడు సంవత్సరాలు ఉద్యోగులతో కలిసిమెలిసి ఆయన కార్మిక వర్గానికి సేవలు అందిస్తూ కార్మికుల మనసులో సముచిత స్థానం దక్కించుకున్న అధికారుల్లో దేవదాస్ ఒకరని వారు తెలిపారు. సంస్థ పట్ల అపారమైన గౌరవం వృతి పట్ల ప్రేమ,కార్మికులకు సేవ చేయాలనే తపన అపారమైన అనుభవం కలిగిన అధికారి బదిలీ పై వెళ్ళడం బాధాకరమైన అంశం ఐనప్పటికీ,రానున్న రోజుల్లో పదోన్నతి ద్వారా సత్తుపల్లి ఏరియా కు తిరిగివచ్చి ఏరియా కార్మిక వర్గానికి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అండర్ -17 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఎంజెపి కూసుమంచి విద్యార్థులు

**పాలేరు ఆర్సి నవంబర్ 12 ప్రజాజ్యోతి:** ఈనెల 11వ న ఖమ్మం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్-17 ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మహాత్మ జ్యోతిబా పూలె కూసుమంచి గురుకుల విద్యార్థి జి. అశోక్ 10వ తరగతి 800 మీటర్ల పరుగుపందెం లో 2వ స్థానం, బి. జశ్వంత్ 9వ తరగతి 3 కి.మీ పరుగు పందెం లో 2వ స్థానం సాధించి ఈనెల 14న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బిసి గురుకులాల ఆర్సిఒ సి.హెచ్ రాంబాబు, పాఠశాల ప్రిన్సిపల్ పేరబోయిన మల్లయ్య,ఏటిపి బి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ వార్డెన్ సి.హెచ్ వెంకటనర్సయ్య, పిఈటి బి.నర్సింహా, పాఠశాల ఉపాధ్యాయబృందం, సిబ్బంది అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## క్రీడాకారిణి బుయ్య ఉమా కి సన్మానం



**ముదిగొండ నవంబర్ 12( ప్రజా జ్యోతి ):**ముదిగొండ మండలం గంధశిరి కి చెందిన బుయ్య ఉమా చదువు డిగ్రీ పూర్తి చేసి రాష్ట్ర స్థాయి సెప్టెంబర్ లో సికింద్రాబాద్ లో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటి స్థానం లో నిలిచి,నేషనల్ స్థాయి గోవాలో జరిగే 100,1500,400 మీటర్ల పరుగు పందెం లో రెడవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ సాధించినందున క్రీడాకారిణి ఉమా ని ముదిగొండ సొసైటీ కార్యాలయంలో సిబ్బంది తో కలసి శాలువాతో సన్మానించి అభినందించిన చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి.

## మోహన్ కుటుంబానికి చేయూత నందించిన కల్లూరు మండల విలేకరులు



**కల్లూరు నవంబర్ 12ప్రజా జ్యోతి:**సమాజంలో నిత్యం మంచి చెడుల పై అన్వేషించే నిరంతర సమాజ సేవలో ఇటు ప్రజానీకానికి అటు ప్రభుత్వాలకు అనుసంధాన వారధిగా ప్రతినిత్యం సమాచార సేకరణలో నిరంతర సమాచార శ్రామికునిగా పనిచేసే మిత్రుడు విలేఖరి అని ఖమ్మం జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) కార్యవర్గ సభ్యులు ఎండి.మున్నాఫ్, ఉబ్బన బాబురావు, ధర్నాసి బాలరాజు అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన విలేకరి వేము మోహన బాబు ఇటీవల కాలంలో అనారోగ్యం మృతి చెందాడు. అట్టి కుటుంబానికి కల్లూరు మండల విలేకరులు అండగా నిలబడి మోహన్ బాబు కూతురు వేము మాధురి, పేరున లక్ష రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి అట్టి ధ్రువ పత్రం భార్య వేము రాజకుమారి కి అందించడం జరిగింది. ఆర్థిక సహాయ అందించటంలో ప్రధాన భూమిక పోషించిన కల్లూరు మండల విలేకరులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేము రాంబాబు, కోట పుల్లయ్య, చెవుల నరేష్, భూక్య శ్రీను, బొల్లం శంకర్, భూక్య సురేష్, మేకల సాంబ, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి

- **టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ పిలుపు**



**మధిర ప్రజా జ్యోతి:**నవంబర్ 30వ తేదీన కల్లూరు లో జరుగునున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి లు పిలుపునిచ్చారు. బుధవారం మధిర ప్రాంతీయ కార్యాలయం లో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లూరు కేంద్రంగా జరుగుతున్న విస్తృత కార్యవర్గ సమావేశాల్లో అతిధుల సందేశాలు, సంవత్సర కాలం పాటు సంఘ కార్యక్రమాల నివేదిక, తీర్మానాలు, విద్యారంగ సమీక్ష ఎజెండాగా ఉటుందని, కావునా ఈ సమావేశాలకు జిల్లా కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి...!





- **జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**పాలేరు ఆర్.సి నవంబర్ 12 ప్రజా జ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి వెటర్నరీ ఉద్యోగి గుండె పోటుతో మృతి



**పాలేరు ఆర్.సి. నవంబర్ 12 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండల కేంద్రం లోని పశు ఆసుపత్రిలో ఉద్యోగిగా పని చేస్తున్న నరేంద్ర గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం తాళ్ళగడ్డ తండాలో చోటుచేసుకుంది. రాజుపేట బజార్ పంచాయతీ తాళ్ళగడ్డతండాకు చెందిన ఓ రైతు తన పశువు డీలవరీ కోసం పశు వైద్యులకు పోన్ చేయగా తక్షణమే స్పందించిన నరేంద్ర ఆ గ్రామానికి వెళ్ళి పశువుకు వైద్యం చేస్తుండగా గుండెపోటు వచ్చి అక్కడిక్కడే కిందపడిపోయిడు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని వెంటనే చెల్లించాలి

- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి పల్లిమోహన్ రావు**



**తిరుమలాయపాలెం, నవంబర్ 12, ప్రజా జ్యోతి :** గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వము ప్రమాద బీమా కింద పోస్టల్ ద్వారా 520 రూపాయలు ప్రతి సంవత్సరము కార్మికులకు చెల్లించటం జరుగుతుంది కానీ ఈ ప్రమాద బీమా బకాయి రెండు నెలలుగా చెల్లించటం లేదు దీనివలన ఏ ఉద్దేశంతో అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో అది నీరు గారి పోతుందని బీమా బకాయి ఉన్నందువల్ల చనిపోయిన కార్మికులకు భీమ వర్తించటం లేదని ఇప్పటికైనా ఈ విషయంలో ప్రభుత్వం అధికారులు అధికారులు చొరవ తీసుకొని వెంటనే గ్రామ పంచాయతీ వర్కర్స్ యొక్క పెండింగులో ఉన్న రెండు నెలల బీమా బకాయిని చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమం లో సి ఐ టి యు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, జిల్లా ఉపేందర్, వశపొంగు వీరన్న, గ్రామ పంచాయతీ వర్కర్స్ షేక్ పాష, షేక్ బషీర్, ఉప్పలయ్య, ఎల్లయ్య, శ్రీను, గురవయ్య, ఉపేందర్, సంగయ్య, గోపి, శ్యాము, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కారం కై చలో ఖమ్మం కలెక్టరేట్

- **ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి. వెంకటరామిరెడ్డి**



**పాలేరు ఆర్ సి నవంబర్ 12 ప్రజా జ్యోతి:**అక్టోబర్ 27 నుంచి 31 వరకి ఎడతెరిపి లేకుండా కురిసినటువంటి మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాని ఆదుకోవాలని నవంబర్. 13 న ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాని విజయవంతం చేయాలని జిల్లాలో ఉన్న రైతాంగాన్ని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి .వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన పంటలు చేతికి వచ్చిన సమయంలో మొంథా తుఫాను వలన వరి.పత్తి. మొక్కజొన్న. మిర్చి. పంటలు దెబ్బతిన్నాయన్నారు. తుఫాను వలన దెబ్బతిన్న వరి ఎకరానికి 30,000. పత్తి. 50000.మిర్చి కి 50000.మొక్కజొన్న కి 27000. కూలిపోయిన ఇండ్లకు 50,000 ఇవ్వాలని. చనిపోయిన రైతులకు 25 లక్షలు ఇవ్వాలని. ఐకెపి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటుచేసి తడిసినటువంటి పంటలను ప్రభుత్వ మద్దతు ధరతో ఆం క్షలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు . చనిపోయిన పశువులకు 70 వేల రూ పాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు రెవెన్యూ. అగ్రికల్చర్ ఆఫీసర్లతో సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 13 వ తారీకున ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాతంగి రామస్వామి, వై ప్రకాష్, కలకొండ సురేష్, శీలం సుదర్శన్, తోట అప్పారావు, చెరుకుపల్లి వీరయ్య పాల్గొన్నారు.

## రూ. 2లక్షల 27,250 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బుధవారం అందజేశారు. ఈ చెక్కులను సదరు లబ్దిదారులు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసుతో లభించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, మున్సిపాలిటీ నాయకులు దండి రంగారావు వెన్నం భాస్కర్, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, రాజబెల్లి, పాల్వాయి యోబు కుమార్, యూసఫ్ (హన్నే), యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, టేకుమట్ల ప్రభాకర్, చింతల ఉదయ్, వెన్నం రిషి, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.